మనసున్న మారాజు సీఎం జగన్


రాపూరులో ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ చేస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి


రాపూరులో భూ హక్కు పత్రాలను అందిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- రైతులకు భూహక్కు పట్టాల పంపిణీ

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనసున్న మారాజు అని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలంలోని రైతులకు భూహక్కు పట్టాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని ఎన్నో పనులను సీఎం జగన్ చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్ద మనసుతో నిరంతరం ఆలోచిస్తున్నారని వివరించారు. ప్రస్తుతం సుమారు రూ.9 లక్షల కోట్లు విలువ చేసే భూములను పేదలకు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. పాఠశాలలు, వైద్యశాలలు అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం అందిస్తున్నారని తెలిపారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో పేదల ఇంటి వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకువచ్చారని పేర్కొన్నారు. అంతటితో ఆగక మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ప్రతి ఇంటికీ పంపించి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ పేద ప్రజల కోసం పాటు పడేదని తెలిపారు. టీడీపీ పెత్తందార్లకు అండగా ఉంటుందని విమర్శించారు. అధికారంలో ఉండగా పేదల గురించి పట్టించుకోని చంద్రబాబునాయుడు ఇప్పుడు పథకాలు ఇస్తానని చెబుతున్నారని దుయ్యబట్టారు. అవసరాన్ని బట్టి ప్రజాప్రతినిధులను మార్పు చేయడం సహజమన్నారు. దాన్ని భూతద్దంలో చూపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. పేదల సంక్షేమం కోసం కృషి చేసే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. అంతకుముందు పంచాయతీ కార్యదర్శులకు ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రవీంద్రారెడ్డి, శశిరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, కలపాటి మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ ఖాదర్‌బాషా, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు గ్రామ సచివాలయం, ఆర్బీకే ప్రారంభం

చిట్టమూరు: మండలంలోని యాకసిరిలో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్బీకేలను గురువారం ప్రారంభించనున్నట్టు వైఎస్సార్ సీపీ నేత, గ్రామ సచివాలయాల కన్వీనర్ గెంజి సుబ్రమణ్యప్రసాద్ తెలిపారు. రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.21.80 లక్షలతో ఆర్బీకేను నిర్మించినట్టు చెప్పారు. వాటిని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

గూడూరు రూరల్ : ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. వారు బుధవారం గూడూరులోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా కార్యదర్శి శివ మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని కోరారు. జాతీయ బ్యాంకుల నుంచి ఆటో డ్రైవర్లకు రుణాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. నారాయణ, చంద్రయ్య, సూరి, ప్రమీల, రాజా పాల్గొన్నారు.

17న కార్తీక వనభోజనం

చిట్టమూరు : తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న గూడూరులో కార్తీక వనభోజనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ నేత, చిట్టమూరు మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అత్తిరాల చిరంజీవి తెలిపారు. గూడూరులోని తాళమ్మ ఆలయంలో జరిగే కార్యక్రమానికి చిట్టమూరు మండలంలోని గౌడ సామాజిక వర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఆడబిడ్డను ముళ్ల పొదల్లో పడేసిన ఘటనపై కేసు నమోదు


చికిత్స పొందుతున్న చిన్నారి

నాయుడుపేట టౌన్ : మండలంలోని కల్లిపేడు గ్రామ సమీపంలో మంగళవారం అప్పుడే పుట్టిన ఆడబిడ్డను ముళ్ల పొదల్లో పడేసిన వారి గురించి పోలీసులు విచారిస్తున్నారు. ఆడబిడ్డను ముళ్లపొదల్లో పడేసినట్టు సమాచారం అందుకున్న కల్లిపేడు సచివాలయ మహిళ పోలీసు ఆర్వీ వరలక్ష్మీ వెంటనే స్థానికులతో కలిసి చిన్నారిని రక్షించారు. అనంతరం 108లో నాయుడుపేట ఆస్పత్రికి తరలించారు. సీడీపీవో ఉమామహేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణెమ్మతో కలిసి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ నరసింహారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో మలోల

సైదాపురం: యువత క్రీడల్లో రాణించాలని నెల్లూరు ఆర్డీవో మలోల తెలిపారు. ఆయన బుధవారం సైదాపురం ఉన్నత పాఠశాల, వేములచేడు సచివాలయం పరిధిలోని క్రీడా మైదానాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్ర ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వేములచేడు గ్రామంలో క్రికెట్ ఆడారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డీటీ అనురాధ పాల్గొన్నారు.

ధ్వజ స్తంభానికి ప్రత్యేక పూజలు


ధ్వజ స్తంభానికి పూజలు చేస్తున్న అర్చకులు

రాపూరు: పోలి పాడ్యమి సందర్భంగా రాపూరులోని రామనాథేశ్వరస్వామి ఆలయంలోని ధ్వజ స్తంభానికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రామనాథేశ్వర శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో 30 రోజులు ధ్వజ స్తంభానికి ఆకాశ దీపం ఏర్పాటు చేస్తామన్నారు. కార్తీక మాసం ముగిసిన తర్వాత ధ్వజ స్తంభానికి పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు. ఈ క్రమంలో శాంతి పూజ నిర్వహించినట్టు చెప్పారు. ఉభయకర్తలుగా మూరంరెడ్డి రామమోహన్‌రెడ్డి, విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు.

కండలేరులో 13.102 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 13.102 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. జలాశయానికి వరద కాలువ నుంచి 100 క్యూసెక్కుల నీరు చేరుతోందన్నారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సీహెచ్‌సీలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు


భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట : పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. దీంతో పనులు ప్రారంభమయ్యాయి. సూళ్లూరుపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 400 మంది డయాలసిస్ పేషెంట్లు తిరుపతి, చెన్నై, నెల్లూరు, గూడూరు తదితర ప్రాంతాలకు వెళుతున్నారు. వారు వ్యయప్రయాసలతో ఇబ్బంది పడుతున్నారు. సూళ్లూరుపేటలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తే సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, పెళ్లకూరు, నాయుడుపేట, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల ప్రజలకు ఎంతో అనుకూలంగా వుంటుంది. సూళ్లూరుపేటలో డయాలసిస్ ఏర్పాటుచేయాలని ఇటీవల వాకాడు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విన్నవించారు. సీఎం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రూ.5 కోట్ల నాబార్డ్ నిధులతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్మించిన నాలుగు భవనాల్లో ఒకదాన్ని డయాలసిస్ సెంటర్‌కు కేటాయించారు. ముఖ్యమంత్రి జగనన్నకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

గండికి శాశ్వతప్రాతిపదికన మరమ్మతులు


రోడ్డుకు చేసిన మరమ్మతులు

దొరవారిసత్రం : తీర ప్రాంత గ్రామాలకు వెళ్లే రోడ్డుకు పడిన గండికి అధికారులు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేశారు. బుధవారం నుంచి వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కారికాడు, వేలికాడు, మీజూరు, నాగినేరి గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్‌బీ రోడ్డుకు మీజూరు సమీపంలో భారీ గండి పడింది. అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చొరవతో గండికి గ్రావెల్ తరలించి శాశ్వత మరమ్మతులు చేపట్టారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి మంగళవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

టీడీపీని ప్రజలు నమ్మరు


నాయుడుపేట: రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఎంపీపీ ధనలక్ష్మి, కిషోర్ యాదవ్

నాయుడుపేట : కష్టకాలంలో ప్రజలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోందని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి తెలిపారు. ఆమె బుధవారం కల్లిపేడు రైతు భరోసా కేంద్రంలో రైతులకు 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో టీడీపీ నేతలు పేదల గురించి పట్టించుకోలేదన్నారు. వరద బాధితులను ఆదుకుంటున్న ప్రభుత్వంపై టీడీపీ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వారు ఎన్ని చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ రూరల్ కన్వీనర్ ఒ.కిషోర్ యాదవ్, వైస్ ఎంపీపీ కృష్ణవేణి, మండల వ్యవసాయాధికారి గణేష్, వైఎస్సార్ సీపీ నాయకులు కరుణాకర్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


పెళ్లకూరు : విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

రైతులకు విత్తనాల పంపిణీ

పెళ్లకూరు: భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకుంటున్నారని ఎంపీపీ పి.శేఖర్‌రెడ్డి తెలిపారు. పునబాక ఆర్బీకేలో బుధవారం నారుమడులు దెబ్బతిన్న రైతులకు 80 శాతం రాయితీతో విత్తనాలు పంపిణీ చేశారు. ఇప్పటికే 125 క్వింటాళ్లు విత్తనాలు అందజేసినట్టు తెలిపారు. జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, ఎంపీటీసీ కుమారస్వామి, నన్నావుల లింగమనాయుడు, మురళి, ఏవో ప్రవీణ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు


చిల్లకూరు : వరగలిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు

చిల్లకూరు : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని జెడ్పీటీసీ మన్నెవ శీనయ్య తెలిపారు. మండలంలోని వరగలి సచివాలయంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఎంపీటీసీ దారా కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ బండి మాధవి, ఈవోపీఆర్‌డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి పద్మజ పాల్గొన్నారు.


రాపూరు: వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న దయాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

రాపూరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి తెలిపారు. పెనుబర్తి సచివాలయంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం ఎదుట సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, లీలామోహన్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, పెంచలస్వామి, శశిరెడ్డి, కలపాటి మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, మధురెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తుపాను బాధితులకు అండగా ఉంటాం


సరుకులు అందజేస్తున్న జిందాల్ స్టీల్ అండ్ పవర్ ఫౌండేషన్ ప్రతినిధులు

చిల్లకూరు : తుపాను బాధితులకు అండగా ఉంటామని తమ్మినపట్నం సమీపంలో ఉన్న జిందాల్ స్టీల్ అండ్ పవర్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. వారు బుధవారం రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో పల్లెవానిదిబ్బ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే 50 గిరిజన కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ తీర ప్రాంతంలోని గ్రామాల్లో పరిశ్రమ సీఎస్ఆర్ నిధుల కింద మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పవర్ ప్లాంట్ సపోర్టింగ్ హెడ్ సుల్తాన్ అహ్మద్ మన్సూరి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ప్రసాద్, సరోజ్‌పాడి, సేఫ్టీ హెడ్ శ్రీనివాసరావు, జోబిన్, మ్యాథ్యూ, డాక్టర్ జీ ప్రతీష్, సుబ్బారావు, కే సుధీర్, సర్పంచ్ నాశిన సుబ్రమణ్యం, రేస్ పాఠశాల అధినేత బాలచెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

వెంకటగిరిలో నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని 10వ వార్డు మల్లమ్మగుడి సచివాలయం పరిధిలో గురువారం వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలి నేదురుమల్లి కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

రాపూరు: రాపూరు ఆర్టీసీ డిపోలో గురువారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ అనీల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 9959225651కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయవచ్చని తెలిపారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నేడు కేంద్ర బృందం పర్యటన

కోట: మండలంలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గురువారం కేంద్ర బృందం పర్యటిస్తుందని గూడూరు డీఎల్‌పీవో వెంకటరమణ తెలిపారు. ఊనుగుంటపాళెం, రుద్రవరం గ్రామా ల్లో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వ్యవస్థను పరిశీలించి జరిగిన నష్టంపై అంచనా వేస్తారని పేర్కొన్నారు. విద్యానగర్‌లో నీట మునిగిన సబ్ స్టేషన్‌ను బృందం పరిశీలిస్తుందన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: భారీవర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి కేంద్ర బృందం గురువారం సూళ్లూరుపేట మండలానికి వస్తోందని తహసీల్దార్ కె.రవికుమార్ తెలిపారు. రైతులు పొలం వద్ద వుండి పంట నష్టం వివరాలను వారికి తెలియజేయాలని సూచించారు.

సీనియర్ న్యాయవాది మృతి


వేనాటి మునికృష్ణారెడ్డి

సూళ్లూరుపేట: పట్టణంలోని కాపువీధికి చెందిన సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నాయకుడు వేనాటి మునికృష్ణారెడ్డి బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఫీజులు తీసుకోకుండా కేసులు వాదించారు. ఆయన మృతికి బార్ కౌన్సిల్ సభ్యులు సంతాపం తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



వెంకటగిరి రూరల్ : మండలంలోని వల్లివేడు ఎస్టీ కాలనీలోని వరద బాధితులకు బుధవారం సచివాలయ కన్వీనర్ శ్రీరామ్ వెంకటసుబ్బరాయులు, సర్పంచ్ పెంచలమ్మ, ఉప సర్పంచ్ శ్రీరాం దివ్య బియ్యం, నిత్యావసర కరుకులు, రూ.2500 నగదు అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ టి.బుజ్జమ్మ, నాయకులు జెండా భాస్కర్‌రెడ్డి, పాపిరెడ్డి, వేణురెడ్డి పాల్గొన్నారు.

చురుగ్గా పారిశుద్ధ్య పనులు

వాకాడు : మండల కేంద్రమైన వాకాడు పంచాయతీలో బుధవారం పారిశుద్ధ్య పనులు చురుగ్గా చేపట్టారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఉప సర్పంచి పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, పంచాయతీ అధికారులు జేసీబీలతో చెత్తను తొలగించారు.

ప్రజా సంక్షేమానికి పెద్ద పీట


అధికారులతో కలిసి అర్జీలు స్వీకరిస్తున్న చైర్ పర్సన్ దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి

నాయుడుపేట టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమానికే పెద్ద పీట వేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి తెలిపారు. పట్టణంలోని కేకే కళ్యాన్ సదన్‌లో బుధవారం జగనన్నకు చెబుతాం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో అన్ని శాఖల అధికారులు ఒకే చోట ఉండి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో సి.రవీంద్ర, తహసీల్దార్ రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శివప్రసాద్, సీడీపీవో ఉమామహేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు జయరామయ్య, సీహెచ్ కుమార్, డి.రవి, సీహెచ్ చెంగయ్య, ఎ.బాబు, షేక్ షబ్బీర్, కె.అశోక్ కుమార్, పి.నాగార్జున, ఎస్.మోహన్ పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

పెళ్లకూరు: మండలంలోని కానూరు దళితవాడలో బుధవారం చేస్తున్న బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. ఎస్ఐ శ్రీకాంత్ కథనం మేరకు.. అరుంధతి కాలనీకి చెందిన బాలికను శ్రీకాళహస్తి మండలం బోరుమానుకండ్రిగకు చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సాయిలక్ష్మి పోలీసులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. వివాహాన్ని అడ్డుకుని బాలికను మన్నారుపోలూరు హోమ్‌కి తరలించారు. బాలిక తల్లిదండ్రులతో పాటు పెళ్లి కుమారుడు, తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధితులకు ప్రభుత్వం చేయూత


దక్కిలి: చాపలపల్లిలో సరుకులు అందజేస్తున్న ఎంపీపీ గోను రాజశేఖర్

దక్కిలి: వరద బాధితులకు ప్రభుత్వం చేయూత ఇస్తోందని ఎంపీపీ గోనురాజశేఖర్ తెలిపారు. ఆయన బుధవారం చాపలపల్లిలో నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్న వారికి నిత్యావసర సరుకులతో పాటు రూ.2,500 నగదు అందజేస్తున్నట్టు తెలిపారు. పొలాల్లో నీరు చేరి పంటలు దెబ్బతిన్న 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు ఇస్తున్నట్టు వివరించారు. మండల సర్వేయర్ సుబ్రమణ్యం, వీఆర్వో రామ్మోహన్ పాల్గొన్నారు. అదేవిధంగా బాలాయపల్లి మండలం కయ్యూరులో సచివాలయ కన్వీనర్ రావిళ్ల రవికుమార్ అధ్వర్యంలో సరుకులు పంపిణీ చేశారు. వీఆర్వో మేకలయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు రావిళ్ల వెంకటకృష్ణమనాయుడు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన


గూడూరులోని ఆర్టీసీ డిపో వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు


వాకాడు : ఆర్టీసీ డిపో గేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

గూడూరు రూరల్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ ఉద్యోగులు బుధవారం గూడూరులోని ఆర్టీసీ డిపో వద్ద ఎస్ఎంయూఏ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. యూనియన్ కడప జోనల్ జాయింట్ సెక్రటరి ఎస్.కె.మహ్మద్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో ఉద్యోగులందరూ ఆనందించారని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్.కె.ఎం.అహ్మద్, ప్రవీణ్, శ్రీధర్, శ్రీనివాసులు, గౌస్, శివ, సంధాని, హేమలత పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

వాకాడు : ఆర్టీసీ వాకాడు డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులు బుధవారం గేట్ వద్ద నిరసన తెలిపారు. ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి మండల పూజ



గూడూరు రూరల్ : గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని నెల్లటూరు ప్రగతి నగర్ గిరిజన కాలనీలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం మండల పూజను ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ జరిగి 45 రోజులు పూర్తయిన సందర్భంగా స్వామికి విశేష పూజలు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహ వచనం, గణపతి పూజ, కలశ పూజ, వాస్తు పూజ, నవగ్రహ మంటపారాధన, నవగ్రహ హోమం, పూర్ణాహుతి చేశారు. అనంతరం అష్టోత్తర శతనామావళి, పంచామృతాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా కామాక్షిదేవి సమేత సోమేశ్వరాలయంలో అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు పుల్లయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.


రేణిగుంట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బాల శ్రీమంత్ రెడ్డి, సూళ్లూరుపేట నాయకులు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, కళత్తూరు శేఖర్‌రెడ్డి